క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మురళి పంతులు

పెద్దశంకరంపేట(మెదక్): బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆసూరి మురళి పంతులు శుక్రవారం నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ఆయనతో పాటు పలు మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, మధు, నారాగౌడ్, సుభాష్‌గౌడ్, పున్నయ్య, రాజుగౌడ్ తదితరులున్నారు.

బాల్య వివాహాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న నవనీత

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని చౌట్లపల్లి, బొగుడభూపతిపూర్, వాడి, బూర్గుపల్లి, మద్దుల్‌వాయి, తొగిటలలో విజన్ ఎన్జీఓ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహాలు చేయడంతో కలిగే నష్టాలను విజన్ ఎన్జీఓ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ నవనీత వివరించారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ



మహిపాల్‌రెడ్డిని పరామర్శిస్తున్న నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు చిట్కుల మహిపాల్‌రెడ్డి తల్లి లక్ష్మి ఇటీవల మరణించారు. ఈ మేరకు శుక్రవారం ఆయనను జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మైనార్టీ నాయకులు కలిసి పరామర్శించారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు



ఎమ్మెల్యే సునీతారెడ్డితో బీఆర్‌ఎస్ నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డిని బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు శుక్రవారం గోమారంలోని ఆమె నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రంగౌడ్, మాజీ సర్పంచ్‌లు పూల అర్జున్, వెంకటేశ్వర్లు, జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు రేణుకుమార్, శేఖర్‌గౌడ్, మల్లేష్, మురళి, వీరేశ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

దుండగులపై చర్యలకు డిమాండ్

నర్సాపూర్: జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా డిమాండ్ చేశారు. కాగా, వెల్దుర్తి మండలంలోని యశ్వంతరావుపేటలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారని ఆయన చెప్పారు. విగ్రహం ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు.

ఇంటింటికీ జమ్మి పంపిణీ



జమ్మి పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ దీప్తి, నాగరాజు

సిద్దిపేటకమాన్: విజయదశమి పర్వదినాన తలపెట్టిన అన్ని పనుల్లో విజయం తథ్యమని కౌన్సిలర్ దీప్తి అన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని 39వ వార్డులో బీఆర్‌ఎస్ నాయకుడు నాగరాజుతో కలిసి ఆమె ఇంటింటికీ జమ్మి ఆకులు, విజయానికి చిహ్నమైన జెండాను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఆలయాలలో జమ్మి మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విజయదశమి



పాపన్నపేట: దుర్గమ్మ ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

దసరా శరన్నవరాత్రోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ పండుగ సందర్భంగా ఆయా ఆలయాల్లో హోమాలు, పూర్ణాహుతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రుల చివరిరోజు అమ్మవారిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



పెద్దశంకరంపేటలో శమీచెట్టుకు పూజలు



వెల్దుర్తి: బండపోసాన్‌పల్లిలో దుర్గామాత శోభాయాత్ర



నర్సాపూర్ రూరల్: దసరా సంబరాల్లో పాల్గొన్న చిన్న చింతకుంట గ్రామస్తులు



నర్సాపూర్‌లో శమీ చెట్టుకు పూజ చేస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్



కొల్చారంలో దుర్గామాత నిమజ్జనోత్సవ శోభాయాత్ర



మనోహరాబాద్: కూచారంలో రావణాసుర దహనం



శివ్వంపేట: గోమారంలో దుర్గామాతను చెరువులో నిమజ్జనం చేస్తున్న భక్తులు



శివ్వంపేట: గోమారంలో దసరా వేడుకల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి



చిలప్‌చెడ్: ఫైజాబాద్‌లో వేడుకగా నిర్వహించిన అమ్మవారి శోభాయాత్ర



చిన్నశంకరంపేట: టి.మాందాపూర్‌లో రావణ దహనం



చేగుంట: వడియారంలో రావణ దహన నిర్వహిస్తున్న భక్తులు



నర్సాపూర్‌లో రావణ దహనం కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రజలు

కనులపండువగా 'ఆర్‌ఎస్‌ఎస్' శోభాయాత్ర



ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

తూప్రాన్: 'ఆర్‌ఎస్‌ఎస్' స్థాపించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్వయం సేవక్‌లు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హెడ్గేవార్, భారత మాత చిత్రపటాలతో ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ మేరకు మహంకాళి దేవాలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర జాతీయ రహదారి వెంట పట్టణంలోని పుర వీధుల్లో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మామిడి నివేదన, స్వామి, ఏపూరి రాజు, తాటి వెంకటేష్, రామునిగారి అశోక్ కుమార్ గౌడ్, కంటాయపాలెం వేణుగోపాల్, తాటి విఠల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ ర్యాలీ

నర్సాపూర్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పాటై వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నర్సాపూర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కార్యావహ ఓంకార్‌తో పాటు ఖండ కార్యావహ అశోక్ ఇతర ప్రతినిధులు, ఆయా ప్రాంతాల ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పట్టణంలోని పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించి మైదానానికి చేరుకున్నారు.



తూప్రాన్: ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శోభాయాత్ర

గ్యాస్‌లీక్.. తప్పిన ప్రమాదం

తొగుట(దుబ్బాక): వంట చేస్తుండగా గ్యాస్‌లీకై ఇంట్లో ఫర్నీచర్ కాలి బూడిదైంది. ఈ ఘటన మండలంలోని చందాపూర్‌లో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బెజుగామ నర్సయ్య ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీకైంది. దీంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఇంట్లో వారు భయంతో బయటకు పరుగులు తీశారు. వెంటనే గ్రామస్తులు సమాచారం అందించడంతో అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ఫ్రిడ్జ్, ఫర్నీచర్, బియ్యం, వంటసామగ్రి, దుస్తులు కాలిపోయాయి.

రాష్ట్ర సాధనలో ఎమ్మార్పీఎస్ కీలక పాత్ర



ఎమ్మార్పీఎస్ జెండాను ఎగుర వేస్తున్న నేతలు

న్యాల్‌కల్(జహీరాబాద్): రాష్ట్ర సాధనకు తెలంగాణతో పాటు ఆంధ్ర, రాయల సీమ ప్రాంతాల్లో ఉద్యమాలు చేపట్టిన ఘనత ఎమ్మార్పీఎస్‌కే దక్కుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాంచెందర్, ఎంఎస్‌పీ అధ్యక్షుడు అబ్రహం అన్నారు. మండల పరిధి న్యామతాబాద్ గ్రామంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు శరణప్ప, సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన చౌరస్తా వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 ఏళ్ల పాటు ఎమ్మార్పీఎస్ అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉల్లాస్ మాదిగ, నిర్మల్ కుమార్ మాదిగ, శాంత్‌కుమార్, నర్సింహారెడ్డి, గొల్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా?

సంగారెడ్డి క్రైమ్: పట్టణంలోని ప్రధాన రోడ్లపై అడ్డంగా ఇసుక, కంకర కుప్పలు ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ఐబీ నుంచి గుర్రంబొమ్మ వరకు నాలుగు నెలల క్రితం బైపాస్ విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. పనులు నత్తనడకన సాగుతున్నాయి. బైపాస్‌లోని మహిళా ప్రాంగణం నుంచి మార్కెట్ యార్డ్ వరకు కొంతదూరం కాంట్రాక్టర్ కంకర పోసి వదిలేశాడు. దీంతో పాదాచారులు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



అదుపు తప్పిన వాహనం

గ్రూప్స్ విజేతలకు ఘన సన్మానం



నార్సింగిలో డీఎస్‌పీ ఉద్యోగం సాధించిన నిఖిల్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రానికి చెందిన సందన నర్సింహులు కుమారుడు నిఖిల్ గ్రూప్–1లో డీఎస్‌పీ ఉద్యోగం సాధించారు. ఈ మేరకు శుక్రవారం వేణుగోపాల స్వామి ఆలయంలో గ్రామస్తులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బాబు, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశంగౌడ్ ఉన్నారు.



కౌడిపల్లి : ముట్రాజ్‌పల్లిలో శ్రీశైలంను సన్మానిస్తున్న గ్రామస్తులు

శ్రీశైలంను ఆదర్శంగా తీసుకోవాలి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ముట్రాజ్‌పల్లిలో గ్రూప్–2 ఫలితాల్లో ఎంపీఓ ఉద్యోగం సాధించిన అంకం శ్రీశైలంను గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశం, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మహమ్మద్ మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రీశైలంను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు.

రంగారెడ్డికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి నివాళులు

కౌడిపల్లి(నర్సాపూర్): మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సోదరుడు రంగారెడ్డి వర్ధంతిని మండల కేంద్రంలోని ఆయన నివాసంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మైనంపల్లి హన్మంతరావ్, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసినిరెడ్డి, నర్సాపూర్ మాజీ మున్సిపాల్ చైర్మన్‌లు మురళీధర్‌యాదవ్, అశోక్‌గౌడ్, శేషసాయిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శాఖయ్య, కృష్ణాగౌడ్ వివిధ మండలాల నాయకులు నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న మైనంపల్లి హన్మంతరావ్, మదన్‌రెడ్డి

కొర్విపల్లిలో పూజలు

చిన్నశంకరంపేట(మెదక్): ఇరవై ఒక్క ఏళ్లుగా కొర్విపల్లిలోని దుర్గామాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, రామచంద్రం, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ అరుణప్రభాకర్, యాదవరావు, పుల్లారావు, శ్రీనివాస్‌రెడ్డి, మనోజ్, గుడ్డు, సురేందర్‌నాయక్, మోహన్‌నాయక్ ఉన్నారు.

తొందర పడకండి

చిన్నశంకరంపేట(మెదక్): స్థానిక ఎన్నికల విషయంలో టికెట్ల కోసం ఒకరిపై ఒకరు ద్వేషం పెంచుకోవద్దని, ఈనెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత ఆలోచిద్దామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హన్మంతరావు సూచించారు. శుక్రవారం మండలంలోని కొర్విపల్లిలో తనను కలిసిన కాంగ్రెస్ నాయకులతో మాట్లాడారు. గ్రామాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ టికెట్ల కోసం ఇప్పటి నుంచి పంచాయతీలు పెట్టుకోవద్దని హితవు పలికారు.

తాత్కాలిక రోడ్డును పరిశీలించిన కలెక్టర్



పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని మక్తభూపతిపూర్ గ్రామానికి వెళ్లే బ్రిడ్జి వర్షాలతో కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఇటీవల తాత్కాలికంగా రోడ్డు మరమ్మతులు చేపట్టగా.. శుక్రవారం కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. వరదలతో కొట్టుకుపోయిన బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఆయా గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో వెనుకబడిన రాష్ట్రం

వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో 22 యేళ్లు వెనక్కి పోయిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం గజ్వేల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కిందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు బీఆర్‌ఎస్ మద్దతు ప్రకటించిందని చెప్పారు. ఈ బిల్లును ప్రధాని, రాష్ట్రపతి వద్దకు తీసుకెళ్లి గెజిట్ వచ్చేలా చూడాల్సిన ప్రభుత్వం సరైన విధంగా ముందుకెళ్లడంలేదని ఆరోపించారు. దీని వల్ల ప్రజల్లో ఎన్నోరకాల అనుమానాలు, అపోహాలు నెలకొన్నాయని, ఈ పరిస్థితికి అడ్డుకట్ట వేసి స్థానిక ఎన్నికలను సజావుగా నిర్వహించాలన్నారు. సమావేశంలో నాయకులు ఎన్‌సీ రాజమౌళి, నవాజ్‌మీరా, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, దుర్గాప్రసాద్, నర్సింగరావు, కనకయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తూప్రాన్‌కు చెందిన కాంగ్రెస్ మున్సిపల్‌మాజీ కౌన్సిలర్ రఘుపతి వంటేరు బీఆర్‌ఎస్ పార్టీలో చేశారు.

గాంధీజీ ఆశయాలు ఆదర్శం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే తునికి, రాయిలాపూర్‌లలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గాంధీజీ మార్గంలో అందరూ నడవాలి

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గాంధీ విగ్రహానికి ఆయా పార్టీల నాయకులు, ఆర్యవైశ్య సంఘం, ఆర్‌వీఎస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చూపిన సన్మార్గంలో అందరూ నడవాలని సూచించారు.

ఘన నివాళులు

నర్సాపూర్: జాతిపిత గాంధీజీ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఆయన విగ్రహానికి పట్టణ గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ అశోక్‌గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్‌గౌడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు ఆంజనేయులుగౌడ్, అనిల్‌గౌడ్, భిక్షపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీకి ఘన నివాళి

కొల్చారం(నర్సాపూర్): జాతిపిత మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ఉన్న మహాత్ముడి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఘనంగా గాంధీ జయంతి

రేగోడ్(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం గాంధీ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గౌతాపూర్‌లో బాపూజీ జయంతి వేడుకలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ మండలంలోని గౌతాపూర్‌లో గాంధీజీ జయంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



కౌడిపల్లి: వెల్మకన్నలో గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రిలకు నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



సంగాయిపేటలో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నర్సాపూర్‌లో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



పెద్దశంకరంపేటలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గౌతాపూర్‌లో..